సాక్షి తిరుపతి

మంగళవారం ; 30 ; మే ; 2023



కల్పవృక్ష వాహనంపై రాజసం

గోవిందరాజస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం స్వామివారు కల్పవృక్ష వాహనంపై విహరించారు.

- 8లో



పోటెత్తిన భక్తులు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తులు పోటెత్తారు. సోమవారం తండోపతండాలుగా తరలివచ్చారు.

	గరిష్టం	కనిష్టం
తిరుపతి	39	27
చిత్తూరు	39	26
తిరుమల	34	23
గూడూరు	39	29
నగరి	40	28

న్యూస్‌రీల్

పౌర్ణమికి ప్రత్యేక బస్సులు



రామచంద్రనాయుడు, ఏటీఎం

తిరుపతి అర్బన్: ఆర్టీసీ తిరుపతి బస్ స్టేషన్ నుంచి పౌర్ణమి సందర్భంగా తిరువణ్ణామలైకి గిరిప్రదక్షిణ సందర్భంగా వెళుతున్న భక్తుల కోసం జూన్ 3వ తేదీ ఉదయం నుంచి రాత్రి పదిన్నర గంటల వరకు ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు తిరుపతి అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్(ఏటీఎం) రామచంద్రనాయుడు తెలిపారు. అంతేకాకుండా రిజర్వేషన్ సౌకర్యం కల్పించినట్లు వెల్లడించారు. తిరువణ్ణామలై నుంచి తిరిగి రావడానికి 4వ తేదీ మధ్యాహ్నం వరకు 100 బస్సులకు రాను పోను రిజర్వేషన్ సౌకర్యం కల్పించామన్నారు. రాను పోను రిజర్వేషన్ చేసుకున్న ప్రయాణికులకు 10 శాతం రాయితీ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందులో తిరువణ్ణామలై చేరుకున్న ఆరు గంటల సమయం గడిచిన తర్వాత రిజర్వేషన్ చేసుకున్న వారికి మాత్రమే ఈ రాయితీ లభిస్తుందని చెప్పారు. ఎక్స్‌ప్రెస్‌లు, సూపర్‌లగ్జరీ, ఏసీ బస్సులకు రిజర్వేషన్ సౌకర్యం కల్పించామని వివరించారు. అదనపు సమాచారం కోసం 9959225684, 9959225686 నంబర్లలో సంప్రదించాలని ఆయన సూచించారు.

శ్రీవారి దర్శనానికి 24 గంటలు

తిరుమల: తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. క్యూకాంప్లెక్స్‌లో 23 కంపార్ట్‌మెంట్లు నిండాయి. ఆదివారం అర్ధరాత్రి వరకు 78,818 మంది స్వామివారిని దర్శించుకోగా.. 39,076 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. స్వామివారికి కానుకల రూపంలో హుండీలో రూ.3.66 కోట్లు సమర్పించారు. టైంస్లాట్ టిక్కెట్లు కలిగిన భక్తులకు సకాలంలోనే దర్శనమవుతుండగా.. దర్శన టిక్కెట్లు లేని భక్తులకు 24 గంటల్లో దర్శనం లభిస్తోంది. ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు కలిగిన భక్తులకు 2 గంటల్లో దర్శనం లభిస్తోంది.

ఖరీఫ్‌నకు ముందే భరోసా!

తిరుపతి అర్బన్: ఖరీఫ్‌నకు ముందే రైతుకు భరోసా ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఏటా ఒక్కో రైతుకు పెట్టుబడి సాయం కింద రూ.13,500 రైతుల ఖాతాల్లో జమచేస్తోంది. ఇప్పటికే నాలుగేళ్లు ఈ పథకాన్ని దిగ్విజయంగా పూర్తిచేసింది. ప్రస్తుతం ఐదో ఏడాది మొదటి విడత మొత్తాన్ని జూన్ ఒకటో తేదీన ఒక్కో రైతుకు రూ.7,500 బ్యాంక్ ఖాతాల్లో జమచేయనుంది. జిల్లాలో మొత్తం 1,76,921 మంది రైతులకు రూ.133.48 కోట్లు కేటాయించింది. జిల్లా స్థాయి కార్యక్రమాన్ని తడ మండలంలో నిర్వహించేందుక యంత్రాంగం కసరత్తు చేస్తోంది.

స్పందనకు 80 ఫిర్యాదులు



వివరాలు తెలుసుకుంటున్న ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డి

తిరుపతి క్రైం: జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 80 ఫిర్యాదులు అందినట్లు ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. ఇందులో భూతగాదాలు, దొంగతనాలు, ఆస్తి వివాదాలపై పెద్ద మొత్తంలో ఫిర్యాదులు అందాయన్నారు. వెంటనే సంబంధిత ఫిర్యాదులను పరిష్కరించాలని పోలీస్ సిబ్బందిని ఆదేశించారు.

పాలిసెట్ కౌన్సెలింగ్ ప్రారంభం

తిరుపతి ఎడ్యుకేషన్ : పదో తరగతి విద్యార్హతతో పాలిటెక్నిక్ డిప్లొమో కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన పాలిసెట్ పరీక్షలో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్ల పరిశీలన(కౌన్సెలింగ్) సోమవారం నుంచి ప్రారంభమైంది. తిరుపతి జిల్లాకు సంబంధించి తిరుపతి కపిలతీర్థంరోడ్డులోని ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో 1 నుంచి 12వేలు ర్యాంకు వరకు విద్యార్థుల సర్టిఫికెట్ల పరిశీలన జరిగింది. ఈ కౌన్సెలింగ్‌కు 84మంది అభ్యర్థులు హాజరై తమ సర్టిఫికెట్లను పరిశీలన చేయించుకున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్, కౌన్సెలింగ్ కోఆర్డినేటర్ డాక్టర్ వై.ద్వారకనాథరెడ్డి తెలిపారు. కౌన్సెలింగ్‌లో భాగంగా మంగళవారం 12,001 నుంచి 28వేలు ర్యాంకు వరకు విద్యార్థుల సర్టిఫికెట్లను పరిశీలన చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కోఆర్డినేటర్ ఎస్.సుధీర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

జూన్‌లో శ్రీవారికి విశేష ఉత్సవాలు

తిరుమల: ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రం తిరుమలలో జూన్ నెలలో జరిగే విశేష ఉత్సవాలను టీటీడీ పీఆర్‌వో విభాగం సోమవారం ఓ ప్రకటనలో తెలిపింది. ఆ వివరాలు ఇలా ఉన్నాయి. జూన్ 2న నమ్మాళ్వార్ శాత్తుమొర, 2 నుంచి 4వ తేదీ వరకు శ్రీవారి ఆలయంలో జ్యేష్ఠాభిషేకం, 4న ఏరువాక పూర్ణిమ, 14న మత్త్రయ ఏకాదశి, 20న పెరియాళ్వార్ ఉత్సవారంభం, 29న శయన ఏకాదశి, చాతుర్మాస్య వ్రతారంభం.

నవశకానికి నాలుగేళ్లు



గ్రామ స్వరాజ్యానికి నాలుగేళ్లు.. అవినీతికి తావులేని పారదర్శక పాలనకు నాలుగేళ్లు.. అర్హతే ప్రామాణికంగా అందరికీ అందుతున్న సంక్షేమ ఫలాలకు నాలుగేళ్లు.. అక్కచెల్లెమ్మ ఆర్థిక స్వావలంబనకు నాలుగేళ్లు.. అవ్వాతాతల ఆత్మగౌరవానికి నాలుగేళ్లు.. విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులకు నాలుగేళ్లు.. అన్నదాత మోముపై చిరునవ్వుకు నాలుగేళ్లు.. నవరత్న పథకాలతో నవశకానికి నాంది పలికి నాలుగేళ్లు.. రాజకీయాల్లో నైతిక విలువలకు పట్టం కట్టి నాలుగేళ్లు.. పెత్తందార్లపై గెలిచి అధికారంలోకి వచ్చిన పేదల ప్రభుత్వానికి నాలుగేళ్లు.. ప్రజాసేవే పరమావధిగా నిరంతరం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టి మంగళవారంతో నాలుగేళ్లు.. అద్భుత సందర్భాన్ని పురస్కరించుకుని సోమవారం జిల్లావ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు.

- విద్య, వైద్యంలో విప్లవాత్మక మార్పులు
- కరువు మాట లేదు.. కరువు మండలాలు లేవు
- సీఎం వైఎస్ జగన్ నాలుగేళ్ల పాలనలో పార్టీలకతీతంగా పాలన

సాక్షి, తిరుపతి: సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఎన్నికల సందర్భంగా ప్రజలకిచ్చిన హామీలను తూచా తప్పక పాటిస్తోంది. నాలుగేళ్లలో ఎన్నో మైలురాళ్లను అధిగమించింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎటు చూసినా అభివృద్ధి పరవళ్లే కనిపిస్తుండడంతో సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

నాడు కరువు.. నేడు పచ్చదనం

చంద్రబాబు హయాంలో కరువు విలయతాండవం చేసేది. వర్షాలు లేక పంటలు పండక రైతులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. బోర్ల కింద సాగు చేసేవారు విత్తనాలు, ఎరువుల కోసం మండల కేంద్రాలకు వెళ్లాల్సి వచ్చేది. ఎన్నో కష్టాలకోర్చి పంట సాగు చేసినా.. గిట్టుబాటు ధరలు ఉండేవి కావు. ఆశించిన ఫలితం చేతికందక.. చేసిన అప్పులు తీరక.. రైతులు ఉరితాళ్లను ఎంచుకోవాల్సి వచ్చేది. కానీ 2019 తర్వాత సర్వం మారిపోయింది. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి కరువు మాటే వినిపించకుండా పోయింది. నాలుగేళ్లు సమృద్ధిగా వర్షాలు పడుతుండడం.. ఉన్న ఊర్లోనే ఆర్‌బీకేల ఏర్పాటు చేసి విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను అందుబాటులోకి తీసుకురావడం రైతులకు ఆనందాన్నిచ్చింది. సాగుకి సాయంగా నిధులను ముందస్తుగా రైతు భరోసా పథకం ద్వారా అందజేయడం, ఉచిత బోర్లు, ఉచిత విద్యుత్ పథకాలతో రైతుకు వెన్నుదన్నుగా నిలవడం సంతోషాన్నిస్తోంది.



తిరుపతిలో వైఎస్సార్‌సీపీ శ్రేణుల బైక్ ర్యాలీ

నవరత్నాలతో వెలుగులు



ప్రభుత్వం నవరత్నాలతో అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. కరోనా కష్టకాలంలోనూ సంక్షేమ పథకాలను కొనసాగించింది. సొంతిల్లులేని వారందరికీ ఉచితంగా ఇంటి స్థలాలు ఇచ్చి జగనన్న కాలనీల పేరుతో ఊర్లు నిర్మిస్తోంది. వలంటీర్ వ్యవస్థను తీసుకొచ్చి.. పింఛన్ అందిస్తోంది. అన్ని సేవ లను అందుబాటులోకి తీసుకొచ్చింది.

పారిశ్రామిక..పరవళ్లు

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామిక వేత్తలు ముందుకు వస్తున్నారు. తిరుపతి, కడప ఈఎంసీ క్లస్టర్లో రూ.10వేల కోట్లకుపైగా పెట్టుబడులతో వివిధ ఎలక్ట్రానిక్ మాన్యుఫాక్చర్ పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ఎంఓయూలు కుదుర్చుకున్నారు. వీటి ద్వారా 29వేల మందికి ఉపాధి అవకాశాలు కల్పించాలని సంకల్పించారు.

రయ్.. రయ్ అంటున్న రహదారులు



ప్రభుత్వం రహదారులకు ప్రాధాన్యమిచ్చింది. పూతలపట్టు-నాయుడుపేట, రేణిగుంట-కడప , చిత్తూరు- తచ్చూరు, చెన్నై- బెంగళూరు జాతీయ రహదారుల పనులు ముమ్మరంగా సాగుతున్నాయి.

మోసగాళ్లకే మోసగాడు



బైక్ ర్యాలీలో తిరుపతి ఎమ్మెల్యే భూమన

తిరుపతి తుడా : 'మోసగాళ్లకే మోసగాడు.. కేటుగాడు.. నయవంచకుడు చంద్రబాబు' అంటూ తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాజమహేంద్రవరం వేదికగా మహానాడులో చంద్రబాబు అబద్ధాల ఆటంబాబును పేల్చాడని, వీటిని చూసిన ఆ పార్టీ నేతలే సిగ్గుతో తలవంచుకుంటున్నారని ఆయన ఆరోపించారు. జగనన్న ప్రభుత్వం ఏర్పడి నాలుగేళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా సోమవారం ఆయన తిరుపతిలో భారీ బైక్‌ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గతంలో చంద్రబాబునాయుడు ఇచ్చిన 650 హామీల్లో ఏ ఒక్కటీ అమలు చేయక చెత్తబుట్టలో వేశారని, ఇప్పుడు కొత్త హామీలిచ్చి మళ్లీ ప్రజలను బురిడీ కొట్టించేందుకు సిద్ధమయ్యారని విమర్శలు గుప్పించారు.

నాలుగేళ్లు..నవరత్న పథకాలు

పథకం పేరు	లబ్ధిదారులు	ఖర్చు చేసిన మొత్తం
జగనన్న అమ్మఒడి	53,187	రూ. 8979.04 లక్షలు
జగనన్న విద్యాదీవెన	42,037	రూ.383.28 కోట్లు
జగనన్న వసతి దీవెన	40,440	రూ.162.96 కోట్లు
జగనన్న అమ్మఒడి	53,187	రూ.152.45 కోట్లు
వైఎస్సార్ ఆరోగ్యశ్రీ	25,780	రూ.115.48 కోట్లు
పీఎంకిసాన్-వైఎస్సార్ రైతుభరోసా	2,23,092	రూ.390.090 కోట్లు
వైఎస్సార్ పెన్షన్‌కానుక	2,67,797	రూ.794.500 కోట్లు
నాడు-నేడు	3,855 పాఠశాలలు, కళాశాలలకు	రూ.1,111 కోట్లు
వైఎస్సార్ సున్నా వడ్డీ (ఎస్‌హెచ్‌జీ రూరల్)	33,138 గ్రూపులకు	రూ.63.150 కోట్లు
వైఎస్సార్ సున్నా వడ్డీ (ఎస్‌హెచ్‌జీ అర్బన్)	5542 గ్రూపులకు	రూ.8.61కోట్లు
వైఎస్సార్ చేయూత	1,00685 మందికి	రూ.218.78 కోట్లు
వైఎస్సార్ ఆసరా	3,10,327 మందికి	రూ.324.28 కోట్లు
జగనన్న విద్యాకానుక	1,69,087 మందికి	రూ.33.21 కోట్లు

పార్టీలు చూడం..అర్హతే ప్రామాణికం

జన్మభూమి కమిటీ సభ్యునికి రూ.1.22 లక్షల లబ్ధి



చిత్తూరు నగరం, వెంగనపల్లెకు చెందిన హేమాద్రినాయుడు టీడీపీ నాయకుడు. జన్మభూమి కమిటీ సభ్యుడు. గత మూడేళ్లుగా ఇతని కుటుంబం పలు ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందింది. రైతుభరోసా కింద రూ.44 వేలు, ఇన్‌పుట్ సబ్సిడీ కింద రూ.6 వేలు, జగనన్నతోడు (రుణం) కింద రూ.30 వేలు, జగనన్నతోడు పథకం వడ్డీ కింద రూ.360, అమ్మఒడి కింద రూ.42 వేలు ఇలా.. మొత్తం రూ.1,22,360 ప్రయోజనం పొందారు.

టీడీపీ కౌన్సిలర్ అభ్యర్థి తండ్రికి పింఛన్



పలమనేరు మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీచేసి ఓడిపోయిన లోకేష్ తండ్రి సుబ్రమణ్యంకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో పింఛన్ మంజూరైంది. టీడీపీ హయాంలో రాని పింఛన్ ఇప్పుడు రావడంతో లబ్ధిదారు ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. ఫిబ్రవరిలో మంజూరైన రూ.2,750 నగదును వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి మురళీకృష్ణ చేతులమీదుగా అందుకున్నారు. తన కుమారుడు మాజీ మంత్రి అమరనాథరెడ్డి ముఖ్య అనుచరుడని.. కానీ పింఛన్ మాత్రం రాలేదని అసహనం వ్యక్తం చేశారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పార్టీలకు అతీతంగా పథకాలు మంజూరు చేస్తోందని హర్షం వ్యక్తం చేశారు.

చంద్రబాబు అనుచరుడికి రూ.1.5 లక్ష లబ్ధి



భాకరాపేట మండలం, చిన్నగొట్టిగల్లుకు చెందిన టీడీపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు మోహన్‌రెడ్డి చంద్రబాబు నాయుడుకు ముఖ్యఅనుచరుడు. ఆయన కుటుంబానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో రూ.1.5 లక్షల లబ్ధి పొందారు. మోహన్‌రెడ్డి భార్య శోభారాణి జెడ్పీటీసీ మాజీ సభ్యురాలు. వీరి కుటుంబంలో క్రాఫ్ ఇన్సూరెన్స్, రైతు భరోసా, వైఎస్సార్ ఆసరా, సున్నావడ్డీ, వృద్ధాప్య పింఛను వంటి పథకాల ద్వారా లబ్ధిపొందుతున్నారు.

సొంతింటి కల నెరవేరింది

కుప్పం మండలం, పోర్లకుంటపల్లి గ్రామానికి చెందిన గోవిందప్ప టీడీపీ క్రియాశీలక కార్యకర్త. జరుగు పంచాయతీలో టీడీపీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారు. ఇతను గత టీడీపీ పాలనలో కాలనీ కోసం కార్యాలయాల చుట్టూ తిరిగినా ఫలితం లేకపోయింది. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక సొంతింటి కల నెరవేరింది. జగనన్న కాలనీలో ఇల్లు కట్టుకుని సంతోషంగా జీవిస్తున్నారు. రైతు భరోసా ద్వారా ప్రతి ఏటా రూ.15వేల చొప్పున పొందుతున్నారు. ఇంకా అమ్మఒడి కింద గోవిందప్ప భార్య మల్లికమ్మ బ్యాంక్ ఖాతాకు నగదు వస్తోంది. టీడీపీ కంటే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో తమకు పథకాలు అందుతున్నాయని హర్షం వక్తం చేస్తున్నారు.

నాలుగేళ్ల సంబరం

వైఎస్సార్‌సీపీ నాలుగేళ్ల పాలనపై ఆ పార్టీ నేతలు సోమవారం జిల్లా వ్యాప్తంగా ర్యాలీలు నిర్వహించారు. జై జగన్.. జోహార్ వైఎస్సార్ నినాదాలు మిన్నంటించారు.



వెంకటగిరిలో నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ



నాయుడుపేటలో బైక్‌ర్యాలీ నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు

రారండోయ్ వేడుకచూద్దాం!

- వెంకన్న బ్రహ్మోత్సవాలకు నేడు అంకురార్పణ



ముస్తాబైన కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం

నారాయణవనం: పద్మావతీ సమేత కల్యాణ వేంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలకు మంగళవారం సాయంత్రం అంకురార్పణ చేపట్టనున్నారు. పది రోజుల పాటు నిర్వహించే ఈ ఉత్సవాలకు టీటీడీ ఏర్పాట్లను పూర్తిచేసింది. బుధవారం ఉదయం ధ్వజారోహణంతో ప్రారంభమయ్యే ఉత్సవాల్లో రెండు వేళలా వివిధ వాహనాలపై స్వామి వారు గ్రామోత్సవంలో పాల్గొననున్నారు. ఆలయంలో చలువ పందిళ్లు వేసి, రంగు రంగుల విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. మాడ వీధుల్లో దశావతార మూర్తులు విద్యుత్ కటౌట్లను ఏర్పాటు చేశారు. వాహన సేవ కొనసాగే వీధుల్లో మైక్ సెట్లను ఏర్పాటు చేశారు. ఉత్సవాల సందర్భంగా ఆలయ అధికారి నాగరాజు, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధరభట్టాచార్య మాట్లాడుతూ బుధవారం ఉదయం 6.30 నుంచి 7.30 గంటల లోపు ధ్వజారోహణంతో ఉత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. జూన్ 4న గరుడసేవ, 7న ఉదయం రథోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. సాయంత్రం జరిగే కల్యాణోత్సవంలో రూ.వెయ్యి చెల్లించి దంపతులు పాల్గొనవచ్చన్నారు. 8వ తేదీ చక్రస్నానం, సాయంత్రం ధ్వజావరోహణంతో ఉత్సవాలు ముగుస్తాయని చెప్పారు.

పెల్లుబికిన ఆగ్రహం

జిల్లా వ్యాప్తంగా సోమవారం ప్రజాగ్రహం పెల్లుబికింది. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు వ్యాఖ్యలకు నిరసనగా వైఎస్సార్‌సీపీ నేతలు భారీ ర్యాలీలు నిర్వహించారు. చంద్రబాబు ఏనాడూ పేదలకు సెంటు భూమి ఇచ్చిన దాఖలాలు లేవని మండిపడ్డారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక పేదల పక్షాన నిలబడి సొంతింటి కల నెరవేర్చుతుంటే ఓర్చుకోలేని చంద్రబాబు నోటికొచ్చినట్టు మాట్లాడడం సబబుకాదని హెచ్చరించారు. సెంటు భూమిని శ్మశానంతో పోల్చడం ఆయన అవివేకానికే నిదర్శనమన్నారు. అధికారం కోసం అర్రులు చాస్తూ అడ్డదిడ్డంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. పేదల ఇంటి స్థలాన్ని శ్మశానంతో పోల్చి వారిని అవహేళన చేశారని మండిపడ్డారు. పేదలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రజాగ్రహంలో కొట్టుకుపోవడం ఖాయమని చెప్పారు. – సాక్షి, తిరుపతి



శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ



నారాయణవనంలో మోటార్‌సైకిల్ ర్యాలీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఆదిమూలం



గూడూరు ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

మీ ఆప్తుల అంత్యక్రియలు, నిర్యాణం సమాచారం వర్ధంతి, జయంతిల నివాళులు ప్రకటనల కోసం సంప్రదించండి.



మీ ఉన్నతికై శ్రమించిన ఆత్మీయుల జ్ఞాపకాలు, నివాళులు బంధుమిత్రులకు మరియు శ్రేయోభిలాషులకు సమాచారం తెలియజేసే అవకాశం.

సాక్షి దినపత్రికలో అంతిమయాత్ర, శ్రద్ధాంజలి, వర్ధంతి, జ్ఞాపకార్థకూడిక తదితర ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో వున్నారు.

SAKSHI

99122 20586, 9951602971

Mail id: tptadvtsakshi@gmail.com

జాతీయ రోలర్ స్కీ స్కేటింగ్ ప్రారంభం



రోలర్ స్కీ స్కేటింగ్ చాంపియన్‌షిప్ పోటీలకు హాజరైన క్రీడాకారులతో నిర్వాహకులు

తిరుపతి ఎడ్యుకేషన్ : జాతీయ స్థాయి 2వ సీనియర్స్ రోలర్ స్కీ స్కేటింగ్ చాంపియన్‌షిప్ పోటీలు సోమవారం తిరుపతి జీవకోనలోని విశ్వం విద్యాసంస్థల ప్రాంగణంలో ప్రారంభమయ్యాయి. తిరుపతి వేదికగా తొలి సారిగా రెండు రోజుల పాటు నిర్వహించనున్న ఈ పోటీలను స్కై అండ్ స్నోబోర్డ్ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి మహ్మద్ అర్షద్, కోశాధికారి రేణుక, ఉపాధ్యక్షుడు రజాక్‌లు ప్రారంభించారు. ఈ పోటీలకు 13 రాష్ట్రాల నుంచి సుమారు 150మంది క్రీడాకారులు హాజరయ్యారు. అనంతరం దామినేడు సమీపంలోని ఓ మార్గంలో క్రీడాకారులకు వివిధ విభాగాల్లో పోటీలను నిర్వహించారు. రాష్ట్ర రోలర్ స్కీ స్కేటింగ్ అసోసియేషన్ చైర్మన్ విశ్వచందన్‌రెడ్డి, కార్యదర్శి రసూల్‌ఖాన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సురేంద్రరెడ్డి, తిరుపతి ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు, మాజీ అంతర్జాతీయ అథ్లెట్ ఆంజనేయులునాయుడు పాల్గొన్నారు.

ది చిత్తూరు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్, చిత్తూరు
ప్రధాన కార్యాలయము, 2-1244, కె.ఆర్.పల్లి, చిత్తూరు జిల్లా-517001

ఖాతాదారులకు విజ్ఞప్తి

బ్యాంకు సి.బి.యస్. సాఫ్ట్ వేర్ టి.సి.యస్ నకు మారిన కారణంగా క్రొత్త ఖాతా నెంబరు కేటాయించబడినది. కావున బ్యాంకు బ్రాంచీల ద్వారా మరియు నెఫ్ట, ఆర్.టి.జి.యస్ / డి.బి.టి మొదలగు ఛానెల్స్ ద్వారా లావాదేవీలు జరుపునప్పుడు క్రొత్త ఖాతా నెంబరును మాత్రమే వినియోగించవలెను. పాత ఖాతా నెంబరును వినియోగించిన యెడల తేది: 01.06.2023 నుండి లావాదేవీలు విఫలమవునని లేదా తిరస్కరించబడునని తెలియజేయడమైనది. క్రొత్త ఖాతా నెంబరు కొరకు సంబంధిత బ్రాంచిని సంప్రదించగలరు.

సం/- ఇ.మనోహర్‌గౌడ్, ముఖ్య కార్యనిర్వహణాధికారి

తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ, తిరుపతి

ప్లాట్లు అమ్మకము (Plots)

తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థచే అభివృద్ధి పరచబడిన వేదాంతపురం గ్రామం రాజీవ్‌నగర్ ఎక్స్‌టెన్షన్ లేఔట్ ప్లాట్లు అమ్మబడును. ఈ సంస్థ నియమ నిబంధనల మేరకు 03.06.2023 న "e" వేలము ద్వారా విక్రయము జరుగును. వివరములకు Website id : www.tudaap.in ఫోన్ నెంబరు 0877-2225730

సం/- యస్.హరికృష్ణ, యం.ఏ, యం.ఫిల్, ఉపాధ్యక్షులు, తుడ, తిరుపతి

కల్పవృక్ష వాహనంపై గోవిందుడి రాజసం



కల్పవృక్ష వాహనంపై ఊరేగుతున్న స్వామివారు



భక్తజనం సందడి



సర్వభూపాల వాహనంపై దర్శనమిస్తున్న శ్రీగోవిందరాజస్వామి

తిరుపతి కల్చరల్: గోవిందరాజస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగో రోజైన సోమవారం ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీగోవిందరాజస్వామి కల్పవృక్ష వాహనంపై విహరిస్తూ భక్తులను కటాక్షించారు. ఉదయం 7 నుంచి 9 గంటల వరకు స్వామి వారి కల్పవృక్ష వాహన సేవ కోలాహలంగా సాగింది. గజరాజులు ముందు కదులుతుండగా భక్తజన బృందాల కోలాటాలు, మంగళవాయిద్యాల నడుమ స్వామివారు ఊరేగుతూ కనువిందు చేశారు. ఉదయం 9.30 నుంచి 10.30 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీగోవిందరాజస్వామి వారి ఉత్సవర్లకు స్నపన తిరుమమజనం నిర్వహించారు. సాయంత్రం 5.30 గంటలకు స్వామివారి ఊంజల్ సేవ వైభవంగా సాగింది. రాత్రి 7 నుంచి 9 గంటల వరకు స్వామివారు సర్వభూపాల వాహనంపై ఊరేగుతూ భక్తులను అనుగ్రహించారు. పెద్ద జీయర్ స్వామి, చిన్న జీయర్ స్వామి, కంకణభట్టార్ ఏపీ. శ్రీనివాస దీక్షితులు, ఆలయ డెప్యూటీ ఈవో శాంతి, ఏఈవో రవికుమార్, సూపరింటెండెంట్ నారాయణ, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ రాధాకృష్ణ పాల్గొన్నారు.

నేడు గరుడ సేవ

శ్రీగోవిందరాజస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి 7 నుంచి 9.30 గంటల వరకు స్వామి వారి గరుడ సేవ అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు.

మృత్యుంజయ స్వామికి విశేష పూజలు



విశేషాలంకారంలో మృత్యుంజయస్వామి

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలోని మృత్యుంజయస్వామికి సోమవారం ఆగమోక్తంగా పూజలు నిర్వహించారు. ముందుగా స్వామివారికి పాలు, పంచామృతం, చందనం, విభూతి, పచ్చకర్పూరంతో అభిషేకం నిర్వహించారు. అనంతరం పలురకాల పుష్పాలు, గజమాల, వెండి నాగాభరణంతో మృత్యుంజయస్వామిని శోభాయమానంగా అలంకరించారు. ధూప, దీప నైవేద్యాలు, మహామంగళహారతులు సమర్పించారు. భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

చెంగాలమ్మ హుండీ ఆదాయం రూ.33.5 లక్షలు

సూళ్లూరుపేట: పట్టణంలోని చెంగాలమ్మ పరమేశ్వరి ఆలయంలో సోమవారం హుండీ కానుకలను లెక్కించారు. రెండు నెలల కాలానికి రూ. 33.56 లక్షలు ఆదాయం వచ్చినట్టు ఆలయ చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి, ఈఓ శ్రీనివాసులురెడ్డి తెలిపారు.

సాగరమాలకు రూ.128.8 కోట్లు



భూషణ్‌కుమార్‌తో తిరుపతి ఎంపీ గురుమూర్తి

తిరుపతి మంగళం: పులికాట్ సరస్సు పర్యావరణ వ్యవస్థ పునరుద్ధరణకు త్వరగా పరిపాలనా అనుమతిని జారీ చేయాలని ఎంపీ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఢిల్లీలో ఓడరేవులు, షిప్పింగ్ జలమార్గాల మంత్రిత్వశాఖ జాయింట్ సెక్రటరీ భూషణ్‌కుమార్‌కి వివరించారు. ఈ ప్రాజెక్టు కోసం సీఎస్ఎస్ కింద రూ.128.8 కోట్ల అంచనా వ్యయంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిపాదనలు చేశాయని గుర్తుచేశారు. ఈ మేరకు ఆయన సానుకూలంగా స్పందించినట్టు ఎంపీ తెలిపారు.

డిప్యూటీ స్పెషల్ కలెక్టర్‌కు

డీఆర్వోగా అదనపు బాధ్యతలు



శ్రీనివాసరావు



కోదండరామిరెడ్డి

తిరుపతి అర్బన్: జిల్లా రెవెన్యూ అధికారి(డీఆర్వో)ఎం.శ్రీనివాసరావును ఏపీ మెడికల్ బోర్డు రిక్రూట్‌మెంట్ మెంబర్ సెక్రటరీగా బదిలీచేశారు. ఆమేరకు సోమవారం కలెక్టరేట్‌కు ఉత్తర్వులు అందాయి. మంగళవారం సాయంత్రం ఆయన రిలీవ్ కానున్నారు. ఈ క్రమంలో గాలేరు–నగరి సుజల స్రవంతి డిప్యూటీ స్పెషల్ కలెక్టర్‌గా పనిచేస్తున్న కోదండరామిరెడ్డికి డీఆర్వోగా అదనపు బాధ్యతలు అప్పగించారు. బుధవారం నుంచి కోదండరామిరెడ్డి బాధ్యతలు స్వీకరించనున్నారు. కొత్త జిల్లాల విభజన నేపథ్యంలో గత ఏడాది ఏప్రిల్ 4వ తేది నుంచి తిరుపతి జిల్లా డీఆర్వోగా ఎం.శ్రీనివాసరావు పనిచేస్తున్నారు. నిత్యం అందరికి అందుబాటులో ఉంటూ సమస్యలకు పరిష్కారం చూపుతారనే మంచి పేరుంది. అయితే ఆయనకు పదోన్నతిలో భాగంగా రాష్ట్రస్థాయి పదవి దక్కడంతో పలువురు ఆయనకు అభినందనలు తెలిపారు.

యువకుడి మృతదేహం లభ్యం



తెలుగుగంగ కాలువలో లభ్యమైన నితీష్ మృతదేహం

వెంకటగిరిరూరల్: స్నేహితులతో కలిసి సరదాగా తెలుగుగంగ కాలువలో ఈత కొట్టి గల్లంతైన పట్టణంలోని బంగారుపేట బీసీ కాలనీకి చెందిన నితీష్(22) మృతదేహం బాలాయపల్లి మండలం, ఊట్లపల్లి తెలుగుగంగ కాలువ గేట్ల వద్ద సోమవారం అగ్నిమాపక అధికారులకు లభ్యమైంది. ఈమేరకు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వెంకటగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించి, అనంతరం బంధువులకు అప్పగించారు.

పార్లమెంట్ భవనం ప్రారంభానికి రాష్ట్రపతిని ఆహ్వానించకపోవడం సిగ్గుచేటు

- ప్రజాస్వామ్యాన్ని అవహాస్యం చేస్తున్న మోదీ
- సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ

తిరుపతి కల్చరల్: పార్లమెంట్ భవనం ప్రారంభోత్సవానికి రాష్ట్రపతిని ఆహ్వానించకపోవడం సిగ్గుచేటని, ప్రజాస్వామ్యాన్ని లౌకిక వ్యవస్థను ప్రధాని మోదీ తుంగలో తొక్కారని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ ధ్వజమెత్తారు. తిరుపతి సీపీఐ కార్యాలయంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రపతిని ఎందుకు ఆహ్వానించలేదో మోదీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ సభ్యులందరూ కలిసి ఎన్నుకున్న దేశ అధ్యక్షురాలిని పిలవకపోవడం దారుణమన్నారు. హిందూ సాంప్రదాయాల ప్రకారం తన చుట్టూ స్వాములు సన్యాసులను పెట్టుకుని ప్రారంభోత్సవం చేయడం విడ్డూరమన్నారు. రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్న మోదీకి కర్ణాటక తరహాలో బుద్ధి చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు. తనను కూడా ఆహ్వానించలేదని తెలంగాణ గవర్నర్ సమర్థించుకోవడం శోచనీయమన్నారు. రాష్ట్రపతిగా ఉన్న ఆదివాసి మహిళను మోదీ అవమానపరిచారని పేర్కొన్నారు. రాష్ట్రపతిని ఆహ్వానించకపోవడంపై 22 రాజకీయ పార్టీలు తీవ్రంగా ఖండించాయని తెలిపారు. బీజేపీ వ్యతిరేక శక్తులను ఏకంచేసి మోదీని గద్దె దింపడమే లక్ష్యంగా ప్రణాళిక రూపొందిస్తామని, జూలైలో జరిగే జాతీయ కౌన్సిల్ సమావేశంలో కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. తెలుగుదేశం పార్టీ మహానాడులో ప్రకటించిన మేనిఫెస్టో గురించి పాత్రికేయులు ప్రస్తావించగా కమ్యూనిస్టు పార్టీ మేనిఫెస్టో తప్ప మిగిలిన ఎవరు ప్రకటించిన అది నేతి బీరకాయలో నెయ్యి లాంటిదేనని సమాధానం ఇచ్చారు.

ప్రతి అర్జీకి పరిష్కారం చూపండి



స్పందనలో అర్జీలను పరిశీలిస్తున్న కలెక్టర్, అధికారులు

- కలెక్టర్ ఆదేశాలు
- స్పందనకు 116 అర్జీలు
- రెవెన్యూ శాఖకు 87

తిరుపతి అర్బన్: స్పందనలో వచ్చే ప్రతి అర్జీకి పరిష్కారం చూపాలని కలెక్టర్ కే.వెంకటరమణారెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో స్పందన కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి అర్జీదారులు తమ సమస్యలను తెలియజేయడానికి విచ్చేశారు. ఈ సందర్భంగా అర్జీదారులకు అవసరం అయిన అన్ని ఏర్పాట్లు చేశారు. తమ సమస్యను నేరుగా కలెక్టర్ కే.వెంకటరమణారెడ్డి, డీఆర్వో శ్రీనివాసరావు, డిప్యూటీ స్పెషల్ కలెక్టర్లు కోదండరామిరెడ్డి, శ్రీనివాసులుకు తమ అర్జీలను అందజేసి సమస్యలను వివరించారు. ఈ క్రమంలో అక్కడికక్కడే పలు సమస్యలను పరిష్కరించారు. ఆయా శాఖల వారీగా 116 అర్జీలు వచ్చాయి.

రెవెన్యూ శాఖకు– 87, పోలీసు శాఖ– 6, కో ఆపరేటివ్ శాఖ – 5, వ్యవసాయ శాఖ – 1, పంచాయితీ శాఖ – 4, రవాణా శాఖ – 1, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ – 1, డీఆర్‌డీఏ – 1, డ్వామా – 1, పరిశ్రమల శాఖ – 2, నీటి పారుదల శాఖ – 1, సర్వే – 1, వికలాంగుల శాఖ –1, జిల్లా విద్యా శాఖ – 2, మున్సిపల్ శాఖ – 1, ఎంప్లాయ్ మెంట్ – 1, మొత్తం కలిపి 116 వినతులను అందుకున్నారు. వాటికి పరిష్కార మార్గాలు చూపించారు. దీంతో అర్జీదారులు సంతృప్తి వ్యక్తంచేశారు.

బ్రహ్మోత్సవాలకు నేడు అంకురార్పణ

నాయుడుపేటటౌన్: పట్టణ పరిధిలోని తుమ్మూరు గ్రామంలో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత కరిమాణిక్యస్వామి వారి బ్రహ్మోత్సవాలు మంగళవారం అంకురార్పణతో ప్రారంభం కానున్నాయి. టీటీడీ ఆధ్వర్యంలో 11 రోజుల పాటు జరిగే బ్రహ్మోత్సవాల్లో స్వామివారు వివిధ వాహనాలపై భక్తులకు దర్శనమివ్వనున్నారు.

నేటి నుంచి వెంకన్న బ్రహ్మోత్సవాలు

గూడూరు: పట్టణంలోని రాజావీధిలో వెలసిన శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం నుంచి జూన్ 9వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ మేరకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

అభ్యంతరాలుంటే తెలపండి

చిత్తూరు కలెక్టరేట్ : బదిలీలకు దరఖాస్తు చేసుకున్న టీచర్ల సీనియారిటీ జాబితాలో ఏవైనా అభ్యంతరాలుంటే తెలపాలని డీఈవో విజయేంద్రరావు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సీఎస్ఈ వెబ్‌సైట్‌లో పొందుపరిచిన జాబితాలను ఆయా టీచర్లు క్షుణ్ణంగా పరిశీలించుకున్న తర్వాత ఎంఈవో, డీవైఈవోల పరిశీలన తర్వాత ఈనెల 30 సాయంత్రం 5 గంటల లోపు సమర్పించాలని చెప్పారు. ఎవరైనా అవతవకలకు పాల్పడితే శాఖాపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని డీఈవో హెచ్చరించారు.

అశ్వవాహనంపై

ఇంద్రవరదుని విహారం



భిక్షాటనకు బయలుదేరిన స్వామివారు



వెండి కిరీటాలతో దాతలు

యాదమరి: స్థానిక త్రివేణి సంగమంలో వెలసిన ఇంద్రవరదుని ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారు అశ్వవాహనంపై సోమవారం విహరించారు. ముందుగా ఉదయం దేవదేవేరులకు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. సాయంత్రం స్వామివారు వెణ్ణాతాయ్ కణ్ణన్ తిరుక్కోళంలో స్వామివారి భిక్షాటన చేశారు. రాత్రి స్వామివారు అశ్వవాహనంపై పుర వీధులలో ఊరేగారు. ఈ సందర్భంగా శాస్త్ర ప్రకారం ఇంద్రవరదుని వస్తువులు, కానుకలను చోరులు అపహరించే కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు స్వామివారిని క్షమాపణ వేడుకుని తిరిగి అప్పగించే ఘట్టాన్ని వేడుకగా జరిపించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం తీర్థవారి, ధ్వజారోహణం నిర్వహించనున్నారు.

వెండి కిరీటాల వితరణ

బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఇంద్రవరదునికి వెండికిరీటాలను వితరణగా అందించారు. యాదమరిలోని గంగా, భూదేవి నర్సరీ యజమాని మనోహర్ యాదవ్ సోమవారం ఉదయం కుటుంబసభ్యులతో కలిసి సుమారు రూ.4లక్షల విలువైన వెండికిరీటాలను అందజేశారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Automobiles

AUTOMOBILES

VEHICLE FOR SALE
■ **Super Cars:** Buying and Selling: Park N Sale. Swift Dezire-19, Baleno-17, Ciaz-16,19, Bolero-16, Innova-05,12,14, Alto-12,14. ✆ 9030100111.

Education

■Govt.బోర్డు 10th /ఇంటర్ పరీక్షలు July -23 (Already failed) వారికి, Oct-23 పరీక్షలు అందరికీ Passకల్పితం లేదా Fee వాపస్. ఫోన్. 95507 00116

DIRECT FINAL YEAR
■**Last Chance:** 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT,B.Tech,Diploma,MA,M.Com,M.Sc, MBA,MCA.Regular/lateral entry.9381287629

FREE COMPUTER EDUCATION
■Regd by Govt of AP. ఫ్రీ కోర్సులు-DCA, MS-Office,DTP,Photoshop(Labఫీ Only)PaidCourses-PGDCA,Tally,C,C++,Java,Python,స్పోకెన్ఇంగ్లీష్ etc. SSCT,భవానీనగర్,తిరుపతి, 9440706077.

ONE SITTING
■ Direct 10th, Inter one Sitting, B.A, B.Com,B.Sc, BBA, B.Tech,M.A, M.Com, M.Sc, MBA, MCA, Distance Education, Tirupati. 7416478396, 7416478395.

PARAMEDICAL
■B.Sc Nursing,BPT& Paramedical Courses Available. DMLT, Anesthesia, Dialysis, Cardiology, Cathlab, Opthalmic, Any Inter Eligible, Tirupati, 7416478396, 7416478395.

SPOKEN ENGLISH
■మీకు ఇంగ్లీషు, హిందీ ఒకే ఒక నెలలో నేర్పించగలము.స్త్రీలకు 8919194913 స్త్రీలు& పురుషులు ఎవరికైనా 9951774479, కోచింగ్ మీ ఇల్లు/ఆఫీసు వద్ద ఇవ్వబడును. ఆన్‌లైన్ Zoom కలదు.

Real Estate

PLOTS FOR SALE
■తిరుపతి హైవేలకు అనుకొని 12వేల నుండి 50వేల వరకు అన్ని సదుపాయాలతో ఫైనల్ అప్రూవ్ ప్లాట్లు కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్, డైరెక్ట్ ఓనర్. ✆ 9502774175, 7995992114.

WANTED
■నాయుడుపేట నుండి తిరుపతి వెళ్ళు హైవేకు దగ్గరగా (200 మీటర్ల లోపు) 10 నుండి 25 ఎకరాల వరకు క్లియర్ టైటిల్ కలిగిన వ్యవసాయ / కమర్షియల్ భూమి కావలెను. 89024 51781.

Services

బంగారం కొనబడును
■బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నవి విడిపించి, ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. స్పాట్ క్యాష్ ✆ 8886 177 699

■బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 90009 92521

Wanted

■ **Wanted Principal** with Good Communication Skills(Preferred 6Yrs Exp.in Administrative Role) & Primary Teachers, BCM High School, Mangalam, 9686920968.

■ ప్రముఖ Govt (R) Co కి మండలాల వారిగా పనిచేయుటకు ఆఫీస్ అసిస్టెంట్స్, మేనేజర్స్ కావలెను. అ: 10th - డిగ్రీ, జీ: 18,000-24,000 ట్రైనింగ్ ఇవ్వబడును. ✆ 8008880057

■తిరుపతి బజాజ్ ఎలక్ట్రానిక్ షోరూంలో ఆఫీస్ బాయ్స్,ప్యాకింగ్‌చేయుటకు,జీ:12,500,PF, ESI, ఫీల్డ్‌ఆఫీసర్‌జీ:15,000,కంప్యూటర్‌పరిజ్ఞానంకల్గిన స్త్రీలుకావలెను. 7396016024, 8904040900.

■ తిరుపతి, సత్యనారాయణపురంలో Fancy Shop నందు Sales Girl గా పనిచేయుటకు ఆడమనిషి కావలెను. సంప్రదించండి సెల్: 8019888644.

■ **Wanted Teachers** for a Reputed School, 1 Class to X Class all Subjects, Computer Faculty, Attractive Salary, S.N Puram, Tirupati, ✆ 9290898331.

■తిరుపతి ప్రముఖ Hospital నందు పనిచేయుటకు ANM, GNM & B.Sc Nursing Sisters కావలెను. Q: Inter, అశోక్‌నగర్, తిరుపతి,0877-2229766, 087909 23362.

■ప్రముఖ కంపెనీ నందు మీ ఇంటి వద్దనే ఉండి పార్ట్ టైమ్/ఫుల్‌టైమ్ పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలయును. జీతం: 15000- ఇన్సెంటివ్స్. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 8341371684

■మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా రోజుకు 50 మెసేజ్‌లు పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. మీ అడ్రస్ వాట్సాప్ చేయండి. వివరాలకు కాల్ చేయండి.8573888520, 90596 33520.

■రమణ రెస్టారెంట్, రేణిగుంట, కెప్టెన్, కిచెన్ సూపర్‌వైజర్, స్టీవార్డ్, లేడీ వెయిటర్స్, మేనేజర్ కావలెను. ✆ 9440109401, 9177480436.

■**Wanted Collection Executives** for Commercial Vehicles - Chittoor Branch. Qualication : Intermediate (or) Degree, Age upto 24 years. Fresher or Similar Experience in Market. Contact : Indusind Bank, D.No. 22-241/B, 1st Floor, Behind Bajaj Auto Show Room, Tirupathi Road, Kattamanchi, Chittoor. ✆ 76748 16655

■హ్యాపీ మొబైల్స్ రిటైల్ షోరూమ్స్‌లో పనిచేయుటకు మన తిరుపతిలో స్టోర్ మేనేజర్, అసిస్టెంట్ స్టోర్ మేనేజర్, క్యాషియర్, మొబైల్ మరియు యాక్సెసరీస్ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Minimum 1-3 Years Exp. ఆకర్షణీయమైన జీతం, PF, ESI కలదు. ఫోన్: 6309481666. recruitment1@happimobiles.com

■బెంగుళూరు బాణసవాడిలో ఇంట్లో వంట పని ఇంటి పని వెజ్ & నాన్ వెజ్ చేయుటకు మహిళ కావలెను. జీతం: 18,000, ఉచిత భోజనం+వసతి కలదు. ఫోన్:9902817655.

■విజాస్‌ఉచితమెడికల్‌షాప్‌కొరకు B.Pharmacy చదివిన,అనుభవముకలిగిన ఫార్మసిస్ట్ కావలెను. దాగుబం లలితమ్మ భాస్కరరావు మెమోరియల్ ట్రస్ట్, పెళ్ళకూరు, తిరుపతి జిల్లా. 94408 24449.

■ఫ్రాంచైజ్ ఆఫర్ (పెట్టుబడి లేదు) మార్కెటింగ్ ఫీల్డ్‌లో అనుభవమున్న వారికి మాత్రమే ఫ్రాంచైజ్ ఇవ్వబడును. Mega Group Man Power & Security. Cont : 7032610569, 7093125169.

■సర్వే (గ్యాస్) చేయుటకు బాయ్స్ & గర్ల్స్ కావలెను. రూం+ఫుడ్ ఫ్రీ, జీతం : 10K-15K, రూములో ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 9889984872, ఇది కన్సల్టెన్సీ కాదు.

■హరేకృష్ణ హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం, జీ: 16K-18K విజయవాడ. ఫోన్: 9840848899,9640528899.

■సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 12 గం॥ డ్యూటీ. జీతం: 12000/-. 45 సంవత్సరాల లోపు వయసు ఉండాలి. వివరాలకు సంప్రదించండి. సెల్: 72880 04466, 72880 08855.

■VIP's ఇంట్లో పేషెంట్‌ని చూసుకోడానికి స్త్రీలు/పురుషులు అర్జెంటుగా కావలెను.ఆయా,వార్డ్ బాయ్స్ ,నర్సులు, వంటవారు, RMP. Dr. Q:5th- డిగ్రీ, 10-30వేలు జీతం. భో+రూం ఫ్రీ. Hyd. 7995374999

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని పాఠకులే పరిశీలించుకుని పెడత ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నాలుగులైన్ల ప్రకటనకు రూ. :375/-
అదనపు లైనుకు రూ.:90/-
CONTACT : 9440166091, 9951602970

సాక్షి ఉద్యోగ అవకాశాలు
ప్రతి మంగళ, శుక్రవారాలలో

WANTED
SO, ASO 15,500/-, సెక్యూరిటీ గార్డ్స్ 13,500/-
తిరుపతి దగ్గరలో రూమ్ భోజనము ఫ్రీ &
తిరుపతి, మదనపల్లి బజాజ్ షోరూంలో ఆఫీస్ బాయ్,
ప్యాకింగ్ హెల్పర్ 12,500/- (PF, ESI) కావలెను.
8686595442, 8904040900

BIOMED INTERNATIONAL
WANTED
1. Quality Manager
Qualification: M.Sc Chemistry (Male only)
Experience : Around 10 years (Documentation knowledge is essential)
2. Quality Control - Chemist
Qualification : M.Sc Chemistry (male/female)
Experience : Fresher / Experience
3. Production - Chemist
Qualification : B.Sc / M.Sc Chemistry (male only)
Experience : 4 - 5 years
4. Boiler Operator
Qualified with second class boiler certificate
Experience : 1 - 4 years
Local 10th Class or Inter fail or Polytechnic People Required
Location: Mekanur (v), Gudur (md), Tirupathi (Dt). A.P - 524410.
Mail id: info@biomedintl.com, biomedqa@gmail.com.
79891 32683
94936 21563, 94914 63163

WANTED TEACHERS
To Teach Primary Classes for all subjects and PET
English Fluency is must.
Salary is negotiable
Please Contact with Original Certificates on 31.05.2023 between 9 AM to 5 PM
NAGARJUNA PUBLIC SCHOOL
Panchali Nagar, RENIGUNTA, Ph: 0877-2275469
What'sapp & Mob: 9440320120, 9441923759

WANTED
LATHE OPERATOR / WELDER
Minimum 5 Years Experience in Lathe Operations and Welding Works (Turning, Milling, Driling etc.,) Apply with your Resume with in 5 days to the below address
MALE / FEMALE WORKERS REQUIRED
Required Male/Female Helpers in Disposable Syringe Mfg Industry Age limit Maximum below 40 Yrs, Qualification - SSC, Inter & ITI Pass / Fail
DORA GROUP OF COMPANIES
Plot No.31 & 36, Industrial Estate, Renigunta Road, Tirupati-517506, Ph: 9963119767, 9000135698
Email: doragrouphr@gmail.com

URGENT REQUIREMENT
We are Taking filed Executives, Telecallers, Backend Officer for Bank Collections
JOB LOCATIONS FOR
Field Executives: Madanapalle, Tirupati, Chittoor
(Qualification: Xth to Degree)
Female Telecallers: Tirupathi
(Qualification: Xth Pass to Degree)
Backend Officer: Computer Skills & Degree Must
(Good Salary, Allowance & Attractive Incentives)
Interview Date: 03.06.2023 to 10.06.2023
JAPALI ASSOCIATES, TIRUPATI
Mobile: 9573137624